# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 166 గుంటూరు, బుధవారం 25- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-










## మళ్లీ రాహుల్ నోట
# అదే మాట

**భోపాల్: ఫిబ్రవరి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణే గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించకుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారం

2 లో

## శాఖలపై పూర్తి పట్టుతో పనిచేయాలి
# మంత్రులకు సీఎం దిశానిర్దేశం

**అమరావతి, ఫిబ్రవరి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామ స్థాయి వరకు చేరేలా మంత్రులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మంత్రులు తమ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఏడాది పొడవునా ప్రజల్లో తిరిగి చేసే సేవలను అసెంబ్లీలో ఒకరోజు సమర్థంగా వివరించగలిగితే, అది ప్రతి ఇంటికీ చేరినట్లే అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అసెంబ్లీలో తమ శాఖలపై పూర్తి అవగాహనతో సమాధానాలు ఇవ్వాలని, స్టేట్మెంట్లు స్పష్టంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. శాఖలపై మరింత పట్టు సాధించి ప్రజలకు సరిగ్గా వివరించాల్సిన బాధ్యత మంత్రులదేనని స్పష్టం చేశారు. వికలాంగుల ధ్రువపత్రాలు కలిగిన వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే ఈ నెల 28న సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. అదే రోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని సీఎం విమర్శించారు. అసెంబ్లీ చర్చలు అర్థవంతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.



**బాధ్యులపై చర్యలు తీసుకోండి..**

శ్రీకాకుళంలో డయేరియా కేసులు, రాజమండ్రిలో కల్తీ పాలు ఘటనలకు సంబంధించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని హెచ్చరించారు. అలాగే మంత్రులు, ఎమ్మెల్యేల ప్రసంగాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో విశ్లేషిస్తున్నామని సీఎం వెల్లడించారు. అసెంబ్లీలో ఎవరు ఎలా మాట్లాడుతున్నారో, ప్రజలకు ఎంత ఉపయోగపడుతున్నారో పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అంతా సమర్థవంతంగా పనిచేయాలని సీఎం పిలుపునిచ్చారు.




# నోరు జారిన నితీశ్

**పాట్నా: ఫిబ్రవరి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ టంగ్ స్లిప్ అయ్యారు. ప్రభుత్వం 'తుపాకులు, బుల్లెట్ల' సాయంతో పాలిస్తోందంటూ విపక్ష ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మంగళవారంనాడు నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో నితీశ్ సహనం కోల్పోయారు. నిరసనలకు దిగిన విపక్ష ఎమ్మెల్యేలను మందలించేందుకు ఎన్డీయే ఇటీవల సాధించిన మెజారిటీని ప్రస్తావించారు. 'మా బలం 2002' అని నితీశ్ చెప్పడంతో అటు విపక్ష ఎమ్మెల్యేలతో పాటు జేడీయూ ఎమ్మెల్యేలు మెదట షాక్ అయ్యారు. ఆ వెంటనే నవ్వులు చిందించడంతో సభాప్రాగణం అహ్లాదంగా మారిపోయింది. ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ–జేడీయూ కూటమి 202 సీట్లు గెలుచుకుంది.

**పోలీసు లాఠీచార్జీపై..**

తొలుత అసెంబ్లీ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే ఆర్జేడీ ఎమ్మెల్యే కుమార్ సర్వజీత్ మాట్లాడుతూ, సోమవారంనాడు

2 లో

# మంత్రి లోకేష్ పనితీరును ప్రశంసించిన హైకోర్టు..




**అమరావతి, ఫిబ్రవరి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది.

ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చూపిన చొరవను కోర్టు అభినందించింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఆడబిడ్డల జోలికి వస్తే

**అమరావతి, ఫిబ్రవరి 24 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యల వల్లే 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయని, పోక్సో కేసులు 8 శాతం, మహిళలపై హత్యలు 45శాతం, సామూహిక అత్యాచారాలు 64 శాతం తగ్గాయని తెలిపారు గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు లేవు కాబట్టే పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, బయటకు వచ్చిన మహిళ తిరిగి ఇంటికి వెళ్తుందో లేదో తెలియని దుస్థితి




ఉండేదని అనిత విమర్శించారు. గత ప్రభుత్వం ప్లాన్ ఆఫ్ ఆక్షన్ ఇవ్వకపోవడం వల్ల రూ. 180 కోట్ల కేంద్ర నిధులు కోల్పోయామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగతనం కేసులో వైసీపీ గ్రామ సర్పంచ్ అరెస్టయ్యారని అన్నారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను

2 లో

# ఎయిర్ అంబులెన్స్ ఘటన..

## వెలుగులోకి కన్నీళ్లు పెట్టించే విషయాలు..

**ఇంటర్‌నెట్ డెస్క్:** జార్ఖండ్ రాష్ట్రంలో చోటుచేసుకున్న ఎయిర్ అంబులెన్స్ ప్రమాదానికి సంబంధించి కన్నీళ్లు పెట్టించే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఒక మనిషి ప్రాణాలు కాపాడటానికి చేసిన ప్రయత్నం మరో ఆరుగురి ప్రాణాలను బలితీసుకుంది. నిన్న (సోమవారం) రాత్రి రాంచీ నుంచి ఢిల్లీ బయలుదేరిన 'ది బీచ్‌క్రాఫ్ట్ సీ90' ఎయిర్ అంబులెన్స్ ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. వాతావరణ పరిస్థితులు

2 లో



# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ: ఫిబ్రవరి 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నూతన పీఎంఓ బిల్డింగ్ సేవా తీర్థ్‌లో మంగళవారంనాడు మంత్రివర్గం సమావేశమైంది. కేరళ పేరు మార్పుతో సహా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. సమావేశానంతరం ఆ వివరాలను కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ మీడియాకు తెలిపారు.

కేరళ పేరును కేరళంగా మార్చే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, పేరు మార్పు బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదానికి పంపుతామని మంత్రి తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తరువాత బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని చెప్పారు.

**మరిన్ని కీలక నిర్ణయాలు**

రూ. 12,236 కోట్ల అంచనా వ్యయంతో మౌలిక సదుపాయాలు, విధానపరమైన నిర్ణయాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటిలో రైల్వేలు, అర్బన్ ట్రాన్‌పోర్ట్, ఏవియేషన్, మౌలికసదుపాయాల కల్పన వంటివి ఉన్నాయి. విద్యుత్ రంగం సంస్కరణలపై కూడా విధానపరమైన

2 లో

## ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు: ఏపీ హోంమంత్రి అనిత

ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాల కోసం వాడకోవడం లేదని, అందువల్లే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 25 శాతం తగ్గాయని అనిత పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు 96,940 కేజీల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబోరేటరీ భవన నిర్మాణాన్ని జగన్ ఆపేశారని, తాము ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు
'రప్పా.. రప్పా.. నరుకుతాం' అని శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ రెచ్చగొట్టేలా మాట్లాడితే కేసు ఫైల్ చేశామని, వైసీపీ కార్యకర్తలు అసభ్యంగా మాట్లాడితే దాన్ని జగన్ సమర్థించడం దారుణమని అన్నారు. గీత దాటి రెచ్చ గొడుతూ మాట్లాడినా చూస్తూ ఊరుకునేందుకు ఇక్కడ సీఎంగా ఉన్నది జగన్ కాదని, చంద్రబాబు అని అనిత పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు చేసిన అరాచకాల ఫలితంగానే వారు 151 నుంచి 11 సీట్లకు దిగజారారని విమర్శించారు.

## ఎయిర్ అంబులెన్స్ ఘటన.. వెలుగులోకి కన్నీళ్లు పెట్టించే విషయాలు..

అనుకూలించనందున విమానం కుప్పకూలడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.హోటల్‌లో ప్రమాదం..
జార్ఖండ్‌లోని లతేహార్ జిల్లా చంద్వాకు చెందిన సంజయ్ కుమార్ షా స్థానికంగా ఓ హోటల్ నడుపుతున్నాడు. సోమవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా హోటల్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సంజయ్ మంటల్లో చిక్కుకున్నాడు. అతడికి 65 శాతం కాలిన గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు అతడిని రాంచిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సంజయ్ పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి డాక్టర్లు ఢిల్లీలోని టాప్ ఆస్పత్రి అయిన శ్రీ గంగారామ్ ఆస్పత్రికి రెఫర్ చేశారు.
రాంచీ నుంచి రోడ్డు ద్వారా సంజయ్‌ను ఢిల్లీకి తీసుకెళ్లేంత సమయం లేదని డాక్టర్లు తేల్చి చెప్పారు. ఎయిర్ అంబులెన్స్ గురించి కుటుంబ సభ్యులకు వివరించారు. బాధితులు.. బంధువులు, తెలిసిన వాళ్లను అడిగి ఎయిర్ అంబులెన్స్ కోసం 7.5 లక్షల రూపాయలు.. చికిత్స కోసం మరికొంత సేకరించారు. రెడ్ బర్డ్ ఎయిర్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి 'ది బీచ్‌క్రాఫ్ట్ సీ90' ఎయిర్ అంబులెన్స్ అద్దెకు తీసుకున్నారు. పేషంట్ సంజయ్ కుమార్ షా, అతడి భార్య అర్చనా దేవి, బంధువు ధ్రువ్ కుమార్, డాక్టర్ వికాస్ కుమార్ గుప్తా, నర్సు సచిన్ కుమార్ మిశ్రా, పైలట్లు వివేక్ వికాస్ భగత్, సవ్‌రాజ్ దీప్‌సింగ్ ఢిల్లీకి బయల్దేరారు.
టేకాఫ్ అయిన 20 నిమిషాల్లోనే..
విమానం రాంచీ నుంచి రాత్రి 7:11 గంటల సమయంలో టేకాఫ్ అయింది. సరిగ్గా 20 నిమిషాలకు ఊహించని విషాదం చోటుచేసుకుంది. విమానం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి కాంటాక్ట్ కోల్పోయింది. ఛత్రా జిల్లాలోని అటవీ ప్రాంతంలో కుప్పకూలిపోయింది. విమానంలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.
అంతా విషాదమే..
భర్తను బతికించుకోవటానికి సంజయ్ భార్య అర్చన ఎంతో శ్రమపడింది. ఈ ప్రయత్నంలోనే భర్తతో పాటు తాను కూడా మృతిచెందింది. సంజయ్, అర్చనలకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోవడంతో వారు అనాథలుగా మిగిలిపోయారు. విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్ వికాస్ కుమార్ గుప్తా తండ్రి బజ్‌రంగీ ప్రసాద్ మాట్లాడుతూ.. 'నా కొడుకును చదివించటం కోసం నా పొలం మొత్తం అమ్మేశాను. అతడికి ఏడేళ్ల కొడుకు కూడా ఉన్నాడు' అంటూ కన్నీరు మున్నీరుగా విలపించాడు.

## నోరు జారిన నితీశ్

పాట్నాలో వేతనాల పెంపుకోసం చౌకీదార్లు జరిపిన ప్రదర్శనపై పోలీసులు లాఠీచార్జి జరపడాన్ని తప్పుపట్టారు. వేతనం పెంపుకోరుతున్న వారు హోం శాఖకు చెందిన వారేనని గుర్తుచేశారు. పలువురు ఎమ్మెల్యేలు సైతం ఆయన వాదనను బలపరుస్తూ, తుపాకీలు, బుల్లెట్లతో పాలన సాగించాలనుకుంటే ఊరుకోమంటూ నినాదాలు చేశారు. విపక్షాల దాడిని వెంటనే నితీశ్ కుమార్ తిప్పికొట్టారు. అనవసరంగా మాట్లాడవద్దని, తాము 2002 మంది ఉన్నామని, అటువైపు ఎందరు మళ్లీ సభలోకి అడుగుపెట్టలేదో గుర్తుంచుకోవాలని విసుర్లు విసిరారు. అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఆర్జేడీ కేవలం 25 సీట్లకే పరిమితం కావడాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి విజయ్ కుమార్ చౌదరి జోక్యం చేసుకుంటూ, చౌకీదార్ అసోసియేషన్ల ప్రతినిధులను పిలిచి వారి డిమాండ్లను పరిశీలిస్తామని, తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో సభ సద్దుమణిగింది.
గతంలోనూ..
కాగా, నితీశ్ కుమార్ గతంలోనూ నోరు జారిన సందర్భాలు ఉన్నాయి. ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షిస్తున్నానంటూ నోరుజారారు. అయితే ఆ తర్వాత దాన్ని సవరించుకున్నారు. అంతకుముందు తన డిప్యూటీగా పనిచేసిన తేజస్వి యాదవ్‌ను పొరపాటును ముఖ్యమంత్రి అని సంబోధించారు. ఒకసారి శాసనమండలిలో మాజీ సీఎం రబ్రీదేవిని ఉద్దేశించి 'యే లడ్కీ' అని సంబంధించడం కూడా అప్పట్లో చర్చనీయాంశమైంది.

## మళ్లీ రాహుల్ నోట అదే మాట

టూ అబద్ధాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.
ఇదే నా సవాల్
అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ. 5.236 కోట్ల అంచనా వ్యయంతో గోండియా–జబల్‌పూర్ రైల్వే లైను డబ్లింగ్ పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ. 2,668 కోట్ల పెట్టుబడితో పునరాఖ్–కియుల్ (గాబఋతీఋఎష్ట్రఖఅస ఖఱబశ్రీ) మధ్య 3,4వ రైల్ లైన్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. రూ. 1,168 కోట్ల అంచనా వ్యయంతో గమారియా–చాందిల్ (+ఖఎష్ట్రఋతీఱఋ ఖఅస జష్ట్రఋఅసఱశ్రీ) మధ్య 3,4వ రైల్వే లైన్ నిర్మాణానికి, రూ. 1,667 కోట్లతో శ్రీనగర్‌లో కొత్త ఇంటిగ్రేటెడ్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్‌కు సమ్మతి తెలిపింది. రూ. 1,067 కోట్లతో అహ్మదాబాద్ మెట్రో ప్రాజెక్టు ఫేజ్–2బి విస్తరణకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట మండలం ఓర్వకల్లు శివాలయ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఏర్పాటుచేసిన ముందస్తు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగాం ఆశీర్వాదం మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొమ్మాలపాటి శ్రీధర్ హాజరైతే పండగే





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** కొమ్మలపాటి శ్రీధర్ ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలలో ఉత్సాహం సందడి వాతావరణం ఉంటుంది మంగళవారం గుంటూరు నగరంలో పెదకూరపాడు నియోజకవర్గ అమరావతి మండలం లింగాపురం గ్రామ వాస్తవ్యులు సరిపూడి శ్రీనివాసరావు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం సందర్భంగా కొమ్మలపాడు శ్రీధర్ వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోసూరు మండల సీనియర్ నాయకులు నలజాల సదా, అచ్చంపేట మండల సీనియర్ నాయకులు మొక్కపాటి గిరిబాబు, అమరావతి మండల సీనియర్ యువ నాయకులు నంబూరి తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు కొమ్మలపాటి రాకతో ఆ కుటుంబం సంతోషంలో మునిగారు .

## పెదకూరపాడు మండలంలో పర్యటించిన కొమ్మాలపాటి శ్రీధర్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామంలో చిరుమామిళ్ల రామారావు మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆయన వెంట నాయకులు సీనియర్ నాయకులు అర్తిమళ్ళ రమేష్, మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య,



బెల్లంకొండ గోపాలరావు, చైర్ పర్సన్ రత్నకుమార్, భాష్యం ఆంజనేయులు, అంద్ర ప్రసాద్, ఇంకా హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## అక్రమ కేసులు దుర్మార్గం: మీసాల సామ్రాజ్యం



**అద్దంకి: క్రైమ్ కాంటాక్ట్ జిల్లా ప్రతినిధి సతీష్** మంగళగిరిలో జరిగిన బిసి సింహ గర్జనను కూటమి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడుగడుగునా ఆటంకాలు కల్పించిందని అద్దంకి నియోజకవర్గ బీసీవై పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర పొలిటికల్ ఎఫెన్స్ కమిటీ సభ్యురాలు మీసాల సామ్రాజ్యం మంగళవారం ప్రకటన ద్వారా విమర్శించారు. తమ అధినేత రామచంద్ర యాదవ్ చేపట్టిన బీసీ సింహ గర్జన విజయవంతం అవ్వడంతో అక్రమ కేసులు బనాయించటం దుర్మార్గపు చర్య అని ఆమె ఖండించారు. వెంటనే కేసులను ఉపసంహరించుకోవాలని సామ్రాజ్యం డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అలా నెరవేర్చని పక్షంలో నెల రోజుల్లో తమ అధినేత రామచంద్ర యాదవ్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు బీసీలు అంత మద్దతు పలుకుతారని సామ్రాజ్యం స్పష్టం చేశారు.

## ఏలూరు, నూజివీడులకు అర్బన్ హెల్త్ సెంటర్లు

నూజివీడు టౌన్, ఫిబ్రవరి 24 ఏలూరు జిల్లాలో రెండు అర్బన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీటిలో ఏలూరు గాలాయిగూడెం, నూజివీడు బంగినపల్లి తోటలో ఏర్పాటు చేయనున్నారు. నూజివీడులో ఇప్పటికే రెండు అర్బన్ పీహెచ్‌సీలు ఉండగా, గత టీడీపీ ప్రభుత్వంలో సీఎం హెల్త్ క్లినిక్‌లు పేరుతో పేరుతో బంగినపల్లితోట, కోనేరుపేటలలో ఏర్పాటుచేశారు. బంగినపల్లి తోటలో భవన నిర్మాణాన్ని స్థానిక ఎంపీపీ పాఠశాలలో నిర్మించడాన్ని కోర్టు ఆదేశాలతో నిలిపివేశారు. అక్కడి నుంచి అర్బన్ పీహెచ్‌సీ భవనాన్ని ఆర్ఆర్ పేటలో నిర్మించే ప్రయత్నంలో కోవిడ్ పరిస్థితులలో స్థానికులు వ్యతిరేకించారు. చివరకు నూజివీడు శివారు ఎమ్మార్ అప్పారావు కాలనీకి తరలించి రూ. 80 లక్షలతో భవన నిర్మాణం పూర్తిచేశారు. బంగినపల్లి తోటలోని అద్దె భవనంలో నడుస్తున్న అర్బన్ పీహెచ్‌సీని ఎమ్మార్ అప్పారావు కాలనీలోకి తరలించేందుకు అధికారులు నిర్ణయం తీసుకోగా, బంగినపల్లితోట, కొత్తపేట తదితర ఐదారు వార్డుల ప్రజలు అర్బన్ పీహెచ్‌సీ తరలింపును వ్యతిరేకిస్తూ మంత్రి కొలుసు పార్థసారథిని కలిసి విన్నవించటంతో, మరో అర్బన్ పీహెచ్‌సీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# శాసనసభలో విద్యార్థులను కలుస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనంద్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు వేమూరు నియోజకవర్గం :** విద్యార్థులకు శాసనసభ వాటి కార్యకలాపాలు పై అవగాహనా కార్యక్రమం లో భాగంగా మంగళవారం వేమూరు నియోజకవర్గం, చుండూరు మండలం యడ్లపల్లి గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు అమర్తలూరు మండలం, అమర్తలూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు అసెంబ్లీ ని సందర్శించారు . ఈ సందర్భంగా వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు విద్యార్థులు ను కలవడం జరిగింది.

# స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద్ బాబు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** విజయవాడలో లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు విజయవాడలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభమైంది.ఈ క్రీడా పోటీలు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం మరియు డీఆర్ఆర్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్నాయి.స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఈ క్రీడలను అధికారికంగా ప్రారంభించారు.ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం మొత్తం 14 క్రీడా విభాగాల్లో మూడు రోజులపాటు పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ క్రీడా ఉత్సవంలో నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా??చదలవాడ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు ప్రజాసేవతో పాటు ఆరోగ్యం పై కూడా దృష్టి పెట్టాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.ఇటువంటి కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల మధ్య స్నేహభావం,ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే డా, చదలవాడ పేర్కొన్నారు.

# మహిళా దినోత్సవ సభను జయప్రదం చేయండి

## ఏపీ జి ఈ ఏ అధ్యక్షులు శిఖా శాంసన్





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** మార్చి ఏడవ తేదీన విజయవాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ నేతృత్వంలో జరిగే మహిళా సదస్సును జయప్రదం కోరుతూ మంగళవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్ ద్వారా ఆహ్వాన కరపత్రములను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం "మహిళా శ్రేయసే బిసమాజ పురోగతి, మహిళా సాధికారతే బిసమాజ అభివృద్ధికి పునాది" అన్న నినాదాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలకు సంబంధించిన వివిధ అంశాలపై నిష్ణాతులైన మహిళలయితే ప్రజెంటేషన్ తో పాటు పానెల్ వారీగా చర్చలు నిర్వహించటం జరుగుతుందన్నారు

వేద కాలం నుండి నేటి కాలం వరకు బిమహిళ ల నిరంతర యాత్ర, పని ప్రదేశంలో గౌరవం కాపాడే చట్ట రక్షణలు మరియు ఇతర చట్టపరమైన హక్కులు, ఆధునిక సమాజంలోబిమహిళల సాధికారత, ఒత్తిడిని జయించి ఆరోగ్యంగా నిలిచిన మహిళలే బినిజమైన విజేతబిస్వీయ సంరక్షణకై మార్గాలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క విశిష్టత తదితర అంశాలపై ఛానల్ వారీగా చర్చలు నిర్వహించడం జరుగుతుందని ఏ పి జి ఈ ఏ క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ బండి రత్తయ్య, యూనియన్ నాయకులు శివుడు, నాగమల్లేశ్వరరావు, అంజమ్మ, ఫాతిమా, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా జీవించాలి డిఎస్పి హనుమంతురావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో సత్తనపల్లి డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు ఆధ్వర్యంలో మంగళవారం పోలీస్ సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది భారీ ఎత్తున పాల్గొన్నారు . ఉదయాన్నే గ్రామంలో సెర్చ్ ప్రారంభించారు . ప్రతి ఇంటికి వెళ్లి తనిఖీ నిర్వహించారు . పత్రం లేని వాహనాలను సీజ్ చేశారు కొన్ని మరణాయుధాలను స్వాధీన పరుచుకున్నారు . సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా గొడవలు లేకుండా జీవించాలని , అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు . అంతే కాకుండా గంజాయి , మత్తు పదార్థాలు లాంటివి ఉన్నట్లయితే యువత జీవితాలు నాశనం అవుతాయని వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రమాదాలు చోటుచేసుకుంటాయని తెలియజేశారు . ప్రతి ఒక్కళ్ళు తప్పకుండా హెల్మెట్లు వాడాలని అన్నారు . గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు . ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే తెలియజేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది భారీ ఎత్తున పాల్గొన్నారు గ్రామానికి చెందిన సౌమిత్ చౌదరి పోలీసు వారిని గౌరవిస్తూ అల్పాహారం ఏర్పాటు చేశారు

# పొడపాడు గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు100 గ్రామాలు కార్యక్రమాన్ని పెదకూరపాడు మండలం పొడపాడులో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం పై అధికారులు దృష్టి పెట్టాలన్న ఎమ్మెల్యే.తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను అధికారులతో సమీక్ష మాట్లాడి పరిష్కరించిన ఎమ్మెల్యే.

ప్రతి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే.నాయకులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్న ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎన్.ధనలక్ష్మి మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు పాటిబండ్ల బాలయ్య, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పోలవరం జిల్లాలో పెద్ద పులి సంచారం కలకలం

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజమండ్రి, ఫిబ్రవరి 24: పోలవరం జిల్లాలో మరోసారి పులి సంచారం కలకలం రేపుతోంది. రంపచోడవరం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదే పులి సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఈ పులిని అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా బంధించి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత, ప్రత్యేక కమిటీ నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో వదిలిపెట్టి.. ఆ వీడియోలను మీడియాకు విడుదల చేశారు.అయితే, ఇదే పులి గత రెండు రోజులుగా మారేడుమిల్లి మండలం అటవీ ప్రాంతంలో కనిపించింది. కాకవాడ, దారగూడెం, నూరుపూడి, సీమగండి, రామన్నవలస, తుర్రూరు, దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల సరిహద్దుల్లో సంచరించినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం మండలంలోని గెద్దాడ, చిలకమామిడి, బూసిగూడెం అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు. పులి సంచారంతో అటవీశాఖ నిఘా పెంచింది.


# సినిమా



## ఉస్తాద్ భగత్ సింగ్‌లో అవేం ఉండవు..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై ఇండస్ట్రీలో భారీ అంచనాలున్నాయి. ఇటీవల విడుదలైన 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పాటకు వస్తున్న అద్భుతమైన రెస్పాన్స్ చూసి... పవన్ కళ్యాణ్ ప్రస్తుత రాజకీయ ఇమేజ్‌కు తగ్గట్టుగా సినిమాలో పవర్ ఫుల్ పొలిటికల్ సెటైర్లు, డైలాగులు ఉంటాయని అభిమానులు లెక్కలేసుకున్నారు. అయితే అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. సినిమాలో ఎలాంటి రాజకీయ అంశాలు, సెటైర్లు, రెఫరెన్సులు ఉండవని దర్శకుడు హరీష్ శంకర్ తాజాగా తేల్చి చెప్పారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో ఉన్నప్పటికీ, ఈ సినిమా పూర్తిగా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా మాత్రమే ప్రేక్షకుల ముందుకు రాబోతోందని స్పష్టం చేశారు. సినిమాలో పొలిటిక్స్‌కు సంబంధించినవి ఏమీ ఉండవని ముందుగానే దర్శకుడు ప్రకటించడం వెనక ఒక స్పష్టమైన వ్యూహం, ఓ బలమైన కారణం ఉంది. సినిమాను రాజకీయాలతో ముడిపెట్టవద్దని, ఎవరినీ ఉద్దేశించి వ్యక్తిగతంగా లేదా ఏ రాజకీయ పార్టీని టార్గెట్ చేస్తూ డైలాగులు ఉండకూడదని పవన్ కళ్యాణ్ మొదటి రోజే హరీష్ శంకర్‌కు కచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. రాజకీయంగా సైద్ధాంతిక విభేదాలు ఉన్నప్పటికీ ప్రకాష్ రాజ్ లాంటి నటులతో పవన్ ఈ సినిమాలో కలిసి పనిచేయడమే ఆయన ఆలోచనా విధానానికి నిదర్శనం. అభిమానులు కేవలం పొలిటికల్ పంచ్‌ల కోసమే థియేటర్లకు వచ్చి నిరాశ చెందకూడదనే ఉద్దేశ్యంతోనే.. అంచనాలను బ్యాలెన్స్ చేయడానికి, అలాగే విడుదలకు ముందు అనవసర వివాదాలకు తావివ్వకుండా ఉండటానికి హరీష్ శంకర్ ఈ విషయాన్ని ముందుగానే క్లారిటీ ఇచ్చారు.

అంతా బాగానే ఉన్నా.. పొలిటికల్ రిఫరెన్సులు లేకపోతే రాజకీయంగా పవన్ సినిమా ఎలాంటి ఇంపాక్ట్ చూపుతుంది? అనే ప్రశ్న అందరిలోనూ మెదులుతోంది. వాస్తవానికి ఒక వర్గాన్ని టార్గెట్ చేసే డైలాగ్స్ లేకపోవడం వల్ల సినిమా రీచ్ మరింత పెరుగుతుంది. పవన్ కళ్యాణ్‌కు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల్లోనూ, వర్గాల్లోనూ అభిమానులు ఉన్నారు. సినిమాను పూర్తిగా పాలిటిక్స్‌కు దూరంగా ఉంచడం వల్ల, సగటు ప్రేక్షకుడు ఎలాంటి పక్షపాతం లేకుండా స్వచ్ఛమైన సినిమాను ఎంజాయ్ చేయగలుగుతారు. పవన్ కళ్యాణ్ మాస్ అప్పీల్‌ను, ఆయన ఆరాను ఇది మరింత పెంచుతుంది. పొలిటికల్ అంశాలు, సెటైర్లు లేకుండా ఉస్తాద్ నిలబడతాడా? అంటే కచ్చితంగా నిలబడతాడనే సమాధానమే వినిపిస్తోంది. గతంలో వీళ్ళిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ఇండస్ట్రీ హిట్ గబ్బర్ సింగ్ కేవలం వినోదం, పవన్ కళ్యాణ్ స్వాగ్, మేనరిజమ్స్ పైనే ఆధారపడి సంచలనం సృష్టించింది. ఉస్తాద్ భగత్ సింగ్‌లో కూడా పొలిటికల్ పంచ్‌లు లేకపోయినా.. పవన్ మార్క్ కామెడీ, హై-వోల్టేజ్ యాక్షన్, దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్, అన్నింటికీ మించి ఫ్యాన్స్‌కి కావాల్సిన హీరో ఎలివేషన్స్ పుష్కలంగా ఉంటాయని డైరెక్టర్ హామీ ఇస్తున్నారు. రోజుకు 18 గంటల పాటు కష్టపడి పవన్ ఈ సినిమా కోసం పనిచేశారు కాబట్టి, ఆయన ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్ పక్కా కమర్షియల్ మీల్స్ లాగా వర్కౌట్ అవుతాయి. మొత్తమ్మీద చూసుకుంటే.. 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒక రాజకీయ అస్త్రంలా కాకుండా.. అభిమానులకు సగటు, అలాగే ప్రేక్షకులకు ఒక పూర్తి స్థాయి విందు భోజనంలా రాబోతోంది. రాజకీయాలకు, సినిమాకు మధ్య స్పష్టమైన గీత గీయడం పవన్ కళ్యాణ్ మెచ్యూరిటీని సూచిస్తుంది. కేవలం ఎలివేషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్ మాత్రమే నమ్ముకుని బరిలోకి దిగుతున్న ఈ చిత్రం.. కంటెంట్ బలంగా ఉంటే పొలిటికల్ వివాదాలతో పనిలేకుండానే బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటగలదు. మార్చి 26న విడుదల కానుంది ఈ చిత్రం.





## వెల్లుల్లి టీతో ఎన్ని లాభాలో..

గుండె ఆరోగ్యం నుంచి బరువు తగ్గడం వరకు, రోగనిరోధక శక్తిని పెంచడం నుంచి కొలెస్ట్రాల్ తగ్గించడం వరకు వెల్లుల్లి టీ చేసే మేలు అంతా ఇంతా కాదు. వందల రూపాయల మాత్రల కంటే, వంటగదిలో అతి తక్కువ ధరకు దొరికే వెల్లుల్లి మన శరీరానికి ఎక్కువ రక్షణ కల్పిస్తుంది. మరి ఈ అద్భుతమైన టీని ఎలా తయారు చేయాలి? ఎవరు తాగకూడదో ఇప్పుడు సవివరంగా తెలుసుకుందాం. వెల్లుల్లి టీ వల్ల కలిగే ప్రయోజనాలు:

గుండెకు రక్ష: వెల్లుల్లి టీ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్త నాళాల్లోని అడ్డంకులను తొలగిస్తుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తూ గుండెపోటు ముప్పును తగ్గిస్తుంది.

రోగనిరోధక శక్తి: వెల్లుల్లిలోని అల్లిసిన్ బ్యాక్టీరియా వైరస్‌లను నాశనం చేస్తుంది. జలుబు, దగ్గు, శ్లేష్మం వంటి సమస్యలతో బాధపడేవారికి ఇది గొప్ప ఉపశమనం.

బరువు తగ్గడం: ఇది శరీర జీవక్రియను  వేగవంతం చేసి, అవాంఛిత కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచి గ్యాస్ సమస్యలను దూరం చేస్తుంది.

వెల్లుల్లి టీ తయారీ విధానం

వెల్లుల్లిని మరీ ఎక్కువగా మరిగిస్తే అందులోని ఔషధ గుణాలు నశిస్తాయి. కాబట్టి ఈ పద్ధతి పాటించండి:

2 లేదా 3 వెల్లుల్లి రెబ్బలను తీసుకుని పొట్టు తీసి బాగా నలపాలి.

నలిపిన వెల్లుల్లిని 10 నిమిషాల పాటు గాలిలో ఉంచాలి (అప్పుడే అల్లిసిన్ విడుదలవుతుంది).

ఒక గ్లాసు నీటిని మరిగించి, స్టవ్ ఆపివేసి, అందులో ఈ వెల్లుల్లి వేసి 5 నిమిషాలు మూత పెట్టి ఉంచాలి.

ఆ తర్వాత వడకట్టి, కొద్దిగా నిమ్మరసం, తేనె కలిపి తాగాలి.

ఎవరు తాగకూడదు?

రోజుకు ఒక కప్పు వెల్లుల్లి టీ సరిపోతుంది. అతిగా తాగితే గుండెల్లో మంట లేదా కడుపులో అల్సర్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా తీవ్రమైన అల్సర్ ఉన్నవారు, శస్త్రచికిత్స జరగబోయే వారు, మరియు రక్తాన్ని పలుచబరిచే మందులు వాడేవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే దీనిని తీసుకోవాలి.

గమనిక: ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. ఏదైనా కొత్త ఆరోగ్య అలవాటును ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.



## కివీ పండు తొక్క తీసి పారేస్తున్నారా?.

విటమిన్ సి అధికంగా ఉండే పండ్లలో కివి ముందు వరుసలో ఉంటుంది. అంతటి పోషకాలున్న ఈ పండు గుజ్జులోనే కాదు పై పొరలో కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయట. కివీ తొక్క తినడం వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు ఏంటి? ఆ పైన ఉండే పీచు ఇబ్బంది లేకుండా ఎలా తినాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

1. జీర్ణక్రియకు ప్రాణం:

కివీ తొక్కలో ఉండే అధిక పీచు పదార్థం పేగుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది మలబద్ధకాన్ని వదిలించడమే కాకుండా, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక బెస్ట్ ఆప్షన్.

2. రోగనిరోధక శక్తి పెంపు:

కివీ తొక్కలో విటమిన్ సి ఇ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరానికి సహజమైన రక్షణ కవచంలా పనిచేస్తాయి. ఇందులోని యాంటీ మైక్రోబియల్ గుణాలు హానికర బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని కాపాడతాయి.

3. మెరిసే చర్మం:

వృద్ధాప్య ఛాయలను తగ్గించడంలో కివీ తొక్క అద్భుతంగా పనిచేస్తుంది. విటమిన్ ఇ చర్మం పొడిబారకుండా చూస్తుంది. కొంతమంది సహజ సౌందర్యం కోసం దీనిని ఫేస్ స్క్రబ్‌లలో కూడా ఉపయోగిస్తారు.

4. వ్యాధుల నుండి రక్షణ:

ఇందులోని ఫ్లేవనాయిడ్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. గుండె జబ్బులు, మధుమేహం క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును తగ్గించడంలో కివీ తొక్క సహాయపడుతుంది.

5. పర్యావరణానికి మేలు:

పండును పూర్తిగా తొక్కతో సహా తినడం వల్ల ఆహార వృధాను తగ్గించవచ్చు. ఇది పర్యావరణానికి మనం చేసే చిన్న సహాయం.

కివీ తొక్కపై ఉండే పీచు పోవాలంటే ఏం చేయాలి?

చాలామంది కివీ పైన ఉండే పీచు చూసి తినడానికి ఇష్టపడరు. కానీ దీన్ని సులభంగా తొలగించవచ్చు:

క్లీనింగ్: పండును తినేముందు వెజిటబుల్ బ్రష్ లేదా గరుకుగా ఉండే గుడ్డతో మెల్లగా రుద్ది కడిగితే పీచు పోతుంది.

గోల్డెన్ కివీ: సాధారణ కివీ కంటే 'గోల్డెన్ కివీ' తొక్క పలచగా ఉంటుంది మరియు పీచు తక్కువగా ఉంటుంది. స్మూతీస్: కివీని తొక్కతో సహా ముక్కలుగా కోసి స్మూతీస్‌లో బ్లెండ్ చేస్తే పీచు అసలు తెలియదు.

## వరల్డ్ కప్ నుంచి భారత్ అవుట్?

టీ20 వరల్డ్ కప్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన టీమిండియా ఇప్పుడు ఇంటిదారి పట్టే పరిస్థితిలో ఉంది. పాయింట్ల పట్టికను చూస్తే, భారత్ ఉన్న గ్రూప్ నుంచి వెస్టిండీస్, సౌతాఫ్రికా జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. అసలు వరల్డ్ ఛాంపియన్ అని పిలుచుకునే మన జట్టుకు ఈ దుస్థితి ఎందుకు వచ్చింది? ఎవరు దీనికి బాధ్యులు? ప్రధానంగా ముగ్గురు ఆటగాళ్ల పేలవ ప్రదర్శనే భారత జట్టును ఈ క్లిష్ట స్థితిలోకి నెట్టిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ ముగ్గురు విలన్లు ఎవరో చూద్దాం. మొదటి పేరు అభిషేక్ శర్మ. భారత జట్టుకు బలమైన ఆరంభాన్ని ఇవ్వాల్సిన బాధ్యత కలిగిన ఈ ఓపెనర్, ఈ వరల్డ్ కప్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఆయన చేసిన పరుగులు కేవలం 15 మాత్రమే. ఇందులో వరుసగా మూడు సార్లు డకౌట్ (సున్నాకే అవుట్) అయ్యి హాట్రిక్ నమోదు చేయడం గమనార్హం. ఓపెనర్ సరైన పునాది వేయకపోవడంతో మిగిలిన బ్యాటర్లు ఒత్తిడికి లోనయ్యారు. జట్టు స్కోరును కనీసం ముందుకు తీసుకెళ్లలేక అభిషేక్ చతికిలపడటం టీమ్ ఇండియా కొంపముంచింది. రెండో ఆటగాడు తిలక్ వర్మ. 2025 ఆసియా కప్ ఫైనల్లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భారత్‌ను గెలిపించిన హీరో, ఇప్పుడు జీరోగా మారాడు. ఈ వరల్డ్ కప్‌లో ఐదు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 107 పరుగులు మాత్రమే చేశాడు. స్ట్రైక్ రేట్ 119 మాత్రమే ఉండటం, కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయకపోవడం తిలక్ వైఫల్యానికి నిదర్శనం. సగటు కేవలం 21.40 వద్దే ఆగిపోయింది. అభిషేక్ విఫలమైనప్పుడు మిడిల్ ఆర్డర్‌లో తిలక్ ఆదుకుంటాడని మేనేజ్మెంట్ ఆశించినా, ఆయన ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు. ఇక మూడో వ్యక్తి వాషింగ్టన్ సుందర్. గాయం నుంచి కోలుకున్న తర్వాత నేరుగా సూపర్-8 వంటి కీలక మ్యాచ్‌లో సుందర్‌కు అవకాశం ఇచ్చారు. వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌ను కాదని మరీ సుందర్‌ను తీసుకున్న మేనేజ్మెంట్ నమ్మకాన్ని ఆయన వమ్ము చేశాడు. ఐదో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. ఇక బౌలింగ్‌లోనైనా మ్యాజిక్ చేస్తాడనుకుంటే ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఇలా కీలక ఆటగాళ్లు చేతులెత్తేయడంతో టీమిండియా సెమీస్ రేసులో వెనుకబడిపోయింది.



## సూర్యసేన సెమీస్ చేరాలంటే ఏం జరగాలి? రన్ రేట్ లెక్కలు ఇవే

టీ20 వరల్డ్ కప్ 2026 ఇప్పుడు ఒక క్లైమాక్స్ సినిమాను తలపిస్తోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా ప్రతి మ్యాచ్ చావో రేవో అన్నట్లుగా మారింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు సెమీఫైనల్ చేరాలంటే కేవలం గెలిస్తే సరిపోదు.. అదృష్టం కూడా తోడవ్వాలి. ముఖ్యంగా సౌతాఫ్రికా చేతిలో ఎదురైన 76 పరుగుల ఘోర పరాజయం భారత్ నెట్ రన్ రేట్‌ను మైనస్ (-3.800)కి పడదోసింది. ఇప్పుడు మన జట్టు గండం గట్టెక్కాలంటే జింబాబ్వేపై జరగబోయే మ్యాచ్‌లో మామూలు విజయం సరిపోదు, ఒక భారీ విధ్వంసం సృష్టించాల్సిందే. జింబాబ్వేను చిత్తుగా ఓడించి రన్ రేట్‌ను పెంచుకుంటేనే, ఆ తర్వాత వెస్టిండీస్‌తో జరిగే పోరులో మనకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో వెస్టిండీస్ ం5.350 రన్ రేట్‌తో అగ్రస్థానంలో ఉంటే, సౌతాఫ్రికా ం3.800 తో రెండో స్థానంలో ఉంది. భారత్ మూడో స్థానంలో పడిపోయింది. ఫిబ్రవరి 26న జింబాబ్వేతో జరగబోయే మ్యాచ్‌లో భారత్ ఎంత భారీగా గెలవాలో ఒకసారి లెక్కలు వేసి చూద్దాం. ఒకవేళ భారత్ మొదట బ్యాటింగ్ చేసి 220 పరుగులు చేస్తే.. జింబాబ్వేను కనీసం 120 పరుగుల లోపే కట్టడి చేయాలి. అంటే 100 పరుగుల కంటే ఎక్కువ తేడాతో గెలిస్తేనే రన్ రేట్ గణనీయంగా మెరుగుపడుతుంది. అలా కాకుండా జింబాబ్వే మొదట బ్యాటింగ్ చేసి 150-160 పరుగులు చేస్తే, భారత్ ఆ లక్ష్యాన్ని కేవలం 11 లేదా 12 ఓవర్లలోనే ఫినిష్ చేయాలి. అప్పుడే మన రన్ రేట్ పాజిటివ్‌లోకి వచ్చి పటిష్టంగా మారుతుంది.

అయితే ఈ లెక్కలు వేయడం సులభమే కానీ, మైదానంలో అమలు చేయడం కష్టం. ఎందుకంటే ఈ వరల్డ్ కప్‌లో జింబాబ్వే మామూలు ఫామ్‌లో లేదు. లీగ్ స్టేజ్‌లోనే ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి దిగ్గజ జట్లనే ఓడించి సెన్సేషన్ క్రియేట్ చేసింది. కాబట్టి వాళ్లను తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. భారత్ సెమీస్ చేరడానికి ఉన్న మెయిన్ ఈక్వేషన్స్ ఒకసారి పరిశీలిస్తే పరిస్థితి ఎంత సంక్లిష్టంగా ఉందో అర్థమవుతుంది. సెమీఫైనల్ ఈక్వేషన్ -- 1 (సౌతాఫ్రికా సాయం చేస్తే)

ఒకవేళ టీమిండియా తన మిగిలిన రెండు మ్యాచుల్లో (జింబాబ్వే, వెస్టిండీస్) గెలిస్తే భారత్ ఖాతాలో 4 పాయింట్లు చేరుతాయి. అదే సమయంలో సౌతాఫ్రికా జట్టు వెస్టిండీస్‌ను ఓడించాలి. అప్పుడు వెస్టిండీస్ 2 పాయింట్లతోనే ఆగిపోతుంది. ఫలితంగా భారత్, సౌతాఫ్రికా నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఇక్కడ నెట్ రన్ రేట్‌తో పెద్దగా ఇబ్బంది ఉండదు.

సెమీఫైనల్ ఈక్వేషన్ - 2 (వెస్టిండీస్ గెలిస్తే)

ఒకవేళ వెస్టిండీస్ జట్టు సౌతాఫ్రికాను ఓడించిందనుకోండి.. అప్పుడు పరిస్థితి మరింత జటిలం అవుతుంది. అప్పుడు భారత్ తన రెండు మ్యాచులను భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. ముఖ్యంగా జింబాబ్వేపై 100 పరుగుల తేడాతో గెలిచి, వెస్టిండీస్‌ను కూడా ఓడిస్తే.. అప్పుడు భారత్, వెస్టిండీస్ చెరో 4 పాయింట్లతో నిలుస్తాయి. అప్పుడు ఎవరి రన్ రేట్ ఎక్కువగా ఉంటే వాళ్లే సెమీస్ వెళ్తారు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.